నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
14 ఫిబ్రవరి 2024
పేజీలు 8

**దినేష్ త్రిపాఠి**

వైస్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్గా జనవరి 4న బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇంతకుముందు వెస్టన్ నేవీ కమాండ్కు కమాండింగ్ ఇన్ చీఫ్ ఫ్లాగ్ ఆఫీసర్గా పని చేశారు. సైనిక్ స్కూల్ రేవా, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లాలో చదివారు. 1985, జూలై 1న నౌకాదళంలో కెరీర్ను ప్రారంభించారు. ఈయన కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ వార్ఫేర్ నిపుణుడు. అతి విశిష్ట సేవా పతకం, నౌసేనా పతకాన్ని అందుకున్నారు.

## అంతర్జాతీయం

### యూరోపియన్ కమిషన్

- 2024 నాటికి 90 శాతం వరకు హరిత వాయు ఉద్గారాలను తగ్గించే ఒక ప్రణాళికను యూరోపియన్ కమిషన్ విడుదల చేసింది. 2050 నాటికి కార్బన్ తటస్థత సాధించే తొలి ఖండంగా యూరప్ను తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని ఇందులో ప్రస్తావించింది. యూరోపియన్ కమిషన్ అనేది 27 దేశాల కూటమి. ఇది బెల్జియంలోని బ్రసెల్స్ కేంద్రంగా పనిచేస్తుంది. దీన్ని 1958, జనవరి 16న ఏర్పాటు చేశారు.

### ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ

- 2030 నాటికి చమురు డిమాండ్ అత్యధికంగా ఉండే దేశాల జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉంటుందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ అంచనా వేసింది. భారత్లో ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు ఇండియా ఎనర్జీ వీక్-2024ను నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్కు సంబంధించిన వివరాలను వెల్లడించింది. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ అనేది పారిస్ కేంద్రంగా పనిచేసే సంస్థ. 1974లో దీన్ని ఏర్పాటు చేశారు. 31 సభ్య దేశాలతో పాటు 13 అనుబంధ దేశాలు ఉన్నాయి.

### ప్రపంచ ఆరోగ్య సంస్థ

- భారత్కు చెందిన 'ది హెల్త్ ఇండియన్ ప్రాజెక్ట్' అనే సంస్థ ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన వ్యాక్సిన్ సేఫ్టీ నెట్లో సభ్యత్వాన్ని




పొందింది. వ్యాక్సిన్ల సురక్షిత కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లో ఏర్పాటు చేసిన ఒక నెట్వర్క్ వ్యవస్థే వ్యాక్సిన్ సేఫ్టీ నెట్. ప్రపంచ ఆరోగ్య సంస్థ స్విట్జర్లాండ్లోని జెనీవా కేంద్రంగా పని చేస్తుంది. ది హెల్త్ ఇండియన్ ప్రాజెక్ట్ అనే సంస్థ 2019లో ఏర్పాటయ్యింది. ఇది ఒక లాభాపేక్ష లేని వ్యవస్థ. 2019లో ఏర్పాటు చేశారు.

### హిందూకుష్ పర్వత శ్రేణి

- హిందూకుష్ హిమాలయ పర్వత శ్రేణిలో జీవ గోళం ఇబ్బందులో ఉందని సమీకృత పర్వత అభివృద్ధి అంతర్జాతీయ కేంద్రం (ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటెయిన్ డెవలప్మెంట్) ఒక నివేదిక విడుదల చేసింది. నిధులతో పాటు వాటిని పరిరక్షించే కార్యాచరణ అత్యవసరం అని కూడా నివేదిక పేర్కొంది. ఈ సంస్థను 1983, డిసెంబర్ 5న ఏర్పాటు చేశారు. ప్రధాన కేంద్రం కఠ్మాండులో ఉంది. హిందూకుష్ పర్వత శ్రేణి హిమాలయాలు 3500 కిలోమీటర్లు విస్తరించాయి. ప్రపంచంలో మొత్తం జీవ వైవిధ్య హాట్స్పాట్లు 36 ఉంటే ఈ పర్వత శ్రేణిలో 2 ఉన్నాయి.

### కేంద్రక విచ్ఛిత్తి

- చంద్రుడిపై అన్వేషణకు ఉద్దేశించిన ప్రాజెక్టుల కోసం కేంద్రక విచ్ఛిత్తితో పనిచేసే ఒక రియాక్టర్ను అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చేపట్టింది. దీనికి సంబంధించిన తొలి దశను పూర్తి చేసింది. రియాక్టర్ రూపకల్పన, పరివర్తనతో పాటు పంపిణీ వ్యవస్థలు ఇందులో భాగంగా ఉంటాయి. చంద్రుడిపై అన్వేషణ ప్రయోగాలకు కేంద్రక విచ్ఛిత్తి రియాక్టర్లే అనువుగా ఉంటాయని నాసా భావిస్తుంది.

### నగోయా ప్రోటోకాల్

- కామెరూన్ నగోయా ప్రోటోకాల్ను ఆమోదించింది. జీవ వైవిధ్య సదస్సుకు సంబంధించిన ఒప్పందం ఇది. ఇది 2014, అక్టోబర్ 12న అమల్లోకి వచ్చింది. జీవ వనరులను అందరికీ సమానంగా అందుబాటులోకి తేవడంతో పాటు జీవ వైవిధ్య పరిరక్షణకు సంబంధించింది. భారతదేశం ఈ ఒప్పందంపై 2011లో సంతకం చేసింది. 2012లో ఆమోదించింది.

## భారతరత్న



- మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్ల, ఎంఎస్ స్వామినాథన్లకు కూడా భారతరత్న అవార్డును ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్, మాజీ ఉప ప్రధాని ఎల్కే అద్వానీలకు ప్రకటించారు. మొత్తం ఐదుగురికి భారతరత్న ప్రకటించారు. ఒక ఏడాదిలో ఇంతమందికి ఈ అవార్డు ఇవ్వడం ఇదే తొలిసారి.
- **పీవీ నరసింహారావు:** 1991 నుంచి 96 వరకు ప్రధానిగా పనిచేశారు. ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలతో ద్రవ్యోల్బణం కట్టడితో పాటు విదేశీ మారక నిల్వల సమస్య తీరింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ఆయన ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన దక్షిణ భారతదేశం నుంచి ప్రధాని అయిన తొలి వ్యక్తి. ఏ సభలోనూ సభ్యత్వం లేకుండా ప్రధాని అయిన తొలి వ్యక్తి. విద్యా శాఖ పేరును మానవ వనరుల మంత్రిత్వ శాఖగా మార్చాక తొలిసారిగా బాధ్యతలు స్వీకరించింది కూడా ఆయనే.
- **చరణ్ సింగ్:** రైతుల ప్రయోజనం కోసం ఎంతో కృషి చేశారు చరణ్ సింగ్. ఆయన దేశానికి ఐదో ప్రధాని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ఐదో ముఖ్యమంత్రిగా పని చేశారు. ఉత్తరప్రదేశ్లో జమీందారీ విధానం రద్దుతో పాటు ల్యాండ్ సీలింగ్ లాంటి చట్టాల అమల్లో కీలకంగా వ్యవహరించారు. ఆయన జన్మదినం అయిన డిసెంబర్ 23ని కిసాన్ దివస్గా నిర్వహిస్తారు.
- **ఎంఎస్ స్వామినాథన్:** ఈయన భారత హరిత విప్లవ పితామహుడు. ఫిలిప్పీన్స్లోని మనీలాలో ఉన్న అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రానికి డైరెక్టర్ జనరల్గా కూడా పని చేశారు. ఐపీఎస్కు ఎంపికయినా, ఆ కెరీర్ను వదులుకున్నారు. ఉన్నత విద్య కోసం ఐరోపా వెళ్లారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. 1954లో కటక్లోని కేంద్ర వరి పరిశోధన సంస్థలో చేరి, దాన్ని వ్యవసాయ పరిశోధన సంస్థగా మార్చడంలో కీలక పాత్ర పోషించారు.

## జాతీయం

### సుస్థిరాభివృద్ధి సమావేశం




- ప్రతి వ్యక్తికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన ఉండాలని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ అన్నారు. ప్రపంచ సుస్థిరాభివృద్ధి సమావేశాన్ని ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు న్యూఢిల్లీలో నిర్వహించారు. 2001 నుంచి ఏటా ఈ తరహా సమావేశాలను ది ఎనర్జీ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ నిర్వహిస్తుంది.

### విద్యాంజలి స్కాలర్షిప్ ప్రోగ్రామ్

- ఎడ్సీఐఎల్ విద్యాంజలి స్కాలర్షిప్ కార్యక్రమాన్ని కేంద్ర విద్యా నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రారంభించారు. నవోదయ విద్యాలయాల్లోని మెరిట్ ఉన్న విద్యార్థులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమం ఇది. కార్పొరేట్ సామాజిక బాధ్యతల నిధులతో పాటు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే విరాళాలను ఈ పథకాన్ని అమలు చేసేందుకు వినియోగిస్తారు. XI, XII, గ్రేడ్ విద్యార్థులకు ముందు ఈ పథకం అమలవుతుంది. ఈడీసీఐఎల్ అంటే పూర్తి రూపం ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్. భారత విద్యా మంత్రిత్వ శాఖలో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ. మినీరత్న కేటగిరీలో ఉంది.

### శాసనాల మ్యూజియం

- దేశంలో తొలి జాతీయ శాసనాల మ్యూజియాన్ని హైదరాబాద్లో ఏర్పాటు చేశారు. సాలార్జంగ్ మ్యూజియం ప్రాంగణంలోనే ఇది అందుబాటులో ఉంది. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి దీన్ని ప్రారంభించారు. శాసనాల అధ్యయనాన్ని ఇంగ్లిష్లో ఎపిగ్రఫీ అని పిలుస్తారు. భారతదేశపు తొలి ఎపిగ్రఫీ మ్యూజియం హైదరాబాద్లో ఉంది.

### సెక్షన్ 24

- సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 24లోని అన్ని రకాల మినహాయింపులు సీబీఐకి వర్తించవని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 24, అలాగే సెక్షన్ 8(1) పలు మినహాయింపులను ఇస్తాయి. దేశ సార్వభౌమాధికారంతో పాటు సైనిక రహస్యాలకు సంబంధించిన సమాచారాన్ని ఇందులో ఇవ్వరు.

### పోటీ పరీక్షల బిల్లు

- పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొనేలా లోక్సభలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. ఇది కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు మాత్రమే వర్తిస్తుంది. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే కోటి రూపాయల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుంది. అయితే విద్యార్థులకు ఇది వర్తించదు.

### ఉమ్మడి పౌరస్మృతి

- ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలని ఉత్తరాఖండ్ రాష్ట్రం నిర్ణయించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. స్వాతంత్ర్యం తర్వాత దీన్ని అమలు చేయనున్న తొలి రాష్ట్రం ఉత్తరాఖండ్. భారత్లో విలీనానికి ముందు నుంచే ఇది గోవాలో అమల్లో ఉంది. ఉమ్మడి పౌరస్మృతిని ప్రస్తావించిన రాజ్యాంగపు ఆర్టికల్ 44. ఇది ఆదేశిక సూత్రాల్లో ఉంటుంది. దీన్ని అమలు చేయాలని షాబానో, సరళాముద్గల్, సైరాభాను కేసుల్లో న్యాయస్థానం కూడా సూచించింది.

### జాంబియాకు వైద్య బృందం

- కలరా విజృంభిస్తుండటంతో ఒక వైద్య బృందాన్ని జాంబియా దేశానికి భారత్ పంపింది. అలాగే వైద్య సౌకర్యాల్లో భాగంగా 3.5 టన్నుల ఔషధాలను కూడా అందించింది.

### ఏఐపై శిక్షణ

- కృత్రిమ మేధపై రెండు మిలియన్ల భారత యువతకు శిక్షణ ఇస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో చైర్మన్ సత్యనాదెళ్ల ప్రకటించారు. దీనికి సంబంధించి ఆ సంస్థ ముంబయిలో ఒక కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది. కృత్రిమ మేధ నైపుణ్యాలతో భారత జీడీపీ వృద్ధి రేటు కూడా గణనీయంగా పెరగనుంది.

### ఎంక్యూ9బీ

- ఎంక్యూ9బీ అనే డ్రోన్లను భారత్ కొనేందుకు అమెరికా అనుమతి ఇచ్చింది. 3.99 బిలియన్ డాలర్లతో 31 డ్రోన్లను భారత్ కొనుగోలు చేయనుంది. ఇవి అత్యంత ఎత్తులో ఎగరగలిగే మానవ రహిత వాహనాలు. 27,000 మీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. అలాగే 50,000 అడుగుల దూరంలోని శత్రువులకు సంబంధించిన వస్తువులను గుర్తించి ధ్వంసం చేయగలదు.

## తెలంగాణ

### టీజీగా మార్పు

- తెలంగాణ వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్ను టీజీగా మార్చనున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో మార్పు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. కొడంగల్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక సంస్థ ఏర్పాటుతో పాటు రాష్ట్రంలో 65 ప్రభుత్వ ఐటీఐలను ఆధునీకరించాలని కూడా నిర్ణయించింది. రాష్ట్ర గేయంగా జయజయహే తెలంగాణ పాటను గుర్తిస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.

### డ్రోన్ పైలట్లకు శిక్షణ



- డ్రోన్ పైలట్లకు అధునాతన శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర విమానయాన అకాడమీ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. డ్రోన్ల నిర్వహణ, నడపటం, దత్తాంశ సేకరణ, మ్యాపింగ్ తదితర అంశాల్లో 15 రోజుల శిక్షణ ఉంటుంది.

## వార్తల్లో వ్యక్తులు

### బుకెలె

- మధ్య అమెరికాలోని గణతంత్ర దేశం అయిన ఎల్ సాల్వెడార్లో నిర్వహించిన ఎన్నికల్లో బుకెలె తిరిగి ఎన్నికయ్యారు. 2019, జూన్ 1 నుంచి ఆయన ఆ దేశాధ్యక్షుడిగా ఉన్నారు. తాజా ఎన్నికల్లోనూ భారీ మెజారిటీ సాధించారు. ఈ దేశ రాజధాని సాన్ సాల్వెడార్.



### అహ్మద్ అవబ్

- యెమెన్ నూతన ప్రధానిగా అహ్మద్ అవబ్ బిన్ ముబారక్ నియమితులయ్యారు.

### ఒల్జాస్ బెక్టెనోవ్

- మధ్య ఆసియాలోని కజకిస్థాన్ కొత్త ప్రధానిగా ఒల్జాస్ బెక్టెనోవ్ను ఆ దేశాధ్యక్షుడు కస్సిమ్ జొమర్ట్ తొకయెవ్ నియమించారు. ఈ దేశ రాజధాని ఆస్తానా. ఇది ఒక భూ పరివేష్టిత దేశం.

### మియో ఒక

- ఆసియా అభివృద్ధి బ్యాంకుకు సంబంధించి భారతదేశపు డైరెక్టర్గా మియో ఒక నియమితులయ్యారు. ఇంతకుముందు ఈ పదవిలో తకియో కొనిషి ఉన్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంక్ ఫిలిప్పీన్స్లోని మనీలా కేంద్రంగా పనిచేస్తుంది. దీన్ని 1966, డిసెంబర్ 19న ఏర్పాటు చేశారు.

### ఉపేంద్ర ద్వివేదీ

- భారత సైన్య లెఫ్టినెంట్ జనరల్గా ఉపేంద్ర ద్వివేదీ నియమితులయ్యారు.

### పీటీ ఉష

- స్పోర్ట్స్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఢిల్లీ స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్తంగా జీవన కాల సాఫల్య పురస్కారాన్ని పీటీ ఉషకు ప్రకటించారు. ఆమె ప్రస్తుతం ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్కు నేతృత్వం వహిస్తున్నారు.

### ఒలెగ్ కొనొనెంకో

- రష్యా దేశానికి చెందిన వ్యోమగామి ఒలెగ్ కొనొనెంకో అంతరిక్షంలో సుదీర్ఘ కాలం కొనసాగిన రికార్డు సాధించాడు. గతంలో 878 రోజులు అంతరిక్షంలో గడిపిన రికార్డు గెన్నడి పాడల్క పేరు మీద ఉంది. ఆ రికార్డ్ను ఒలెగ్ అధిగమించాడు.

## క్రీడలు

### బిమ్స్టెక్ ఆక్వాటిక్ చాంపియన్షిప్

- బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీసెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కో ఆపరేషన్ (బిమ్స్టెక్) సంస్థ చాంపియన్షిప్ పోటీలు న్యూఢిల్లీలో ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు నిర్వహించారు. సభ్య దేశాలన్నీ ఇందులో పాల్గొన్నాయి.



వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

